క్లుప్తంగా

నేడు వైఎస్సార్ వర్ధంతి

మఠంపల్లి : మండల కేంద్రంలోని దివంగత సీఎం డాక్టర్.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద శనివారం నిర్వహించబోయే వైఎస్సార్ వర్ధంతిని జయప్రదం చేయాలని మఠంపల్లి మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతీకిషోర్‌రెడ్డి, వైఎస్సార్ అభిమాన నాయకుడు గాదె జయభారత్‌రెడ్డి కోరారు. శుక్రవారం వారు మఠంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కర్నె వెంకన్న, జార్జిరెడ్డి, ఇన్నారెడ్డి, కర్నె వెంకటేశ్వర్లు, అంతోనిరెడ్డి, బాలశౌరిరెడ్డి, చిన్నపురెడ్డి, జోసఫ్‌రెడ్డి, తదితరులున్నారు.

ఓజో ఫౌండేషన్ చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న ఓజో ఫౌండేషన్ ఇన్‌చార్జ్ వెంకన్న

హుజూర్‌నగర్ : పట్టణంలోని తిలక్ నగర్‌లో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన కె.ఆంధ్రపాల్, వెన్నెపూస విరిగి బాధపడుతున్న కె.నాగార్జున కుటుంబసభ్యులకు ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆదేశాలతో ఓజో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న శుక్రవారం వారికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కాకునూరి శివారెడ్డి, బాబురావు, శ్రీను, సాయి విరాట్, తిరుపతి, సైదులు, జోష్, వినయ్, సునీల్, అంజి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగ



జానలదిన్నెలో బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

నేరేడుచర్ల : మున్సిపాలిటీతో పాటు మండలంలోని జానలదిన్నెలో బోనాల పండుగను ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఎస్ఐగా ఎంపికైన అశోక్‌కు సన్మానం



అశోక్‌ను సన్మానిస్తున్న వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య, గ్రామస్తులు

మునగాల : మండలంలోని తాడువాయికి చెందిన జిల్లేపల్లి చినరామయ్య- ముత్యాలమ్మ దంపతుల మనుమడు రెడపంగు అశోక్ ఎస్ఐ ఉద్యోగానికి ఇటీవల ఎంపిక కావడంతో శుక్రవారం వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్యానాయక్, గ్రామపెద్దలు మాతంగి వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి శ్రీనివాస్, కోట పాపయ్య, బాలకృష్ణ, పెదవెంకన్న, కిరణ్, వెంకటేష్, జ్యోతిబసు, పవన్, రవి పాల్గొన్నారు.

కథల పుస్తకాలు పంపిణీ



విద్యార్థులకు కథల పుస్తకాలు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మండలంలోని పుల్లంబండతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కథల పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు మేధావుల జీవిత చరిత్ర, కథల పుస్తకాలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాలిశెట్టి శ్రీధర్, లయన్స్ క్లబ్ సభ్యుడు గంటా రంగారెడ్డి, అంగన్‌వాడీ టీచరు సైదమ్మ తదితరులు ఉన్నారు.

పంట పొలంలో కుప్పకూలిన మహిళ



వనజ (ఫైల్)

మునగాల : గుండెపోటుతో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎర్రం వనజ (32) పని నిమిత్తం పొలానికి వెళ్లగా హఠాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలి మృతిచెందింది. కాగా పరిసర ప్రాంత ప్రజలు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. ఇదిలా ఉండగా రెండేళ్ల క్రితం వనజ మామ, గత ఏడాది క్రితం భర్త అనారోగ్యానికి గురై మృతిచెందారు. మృతురాలికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. వనజ మృతితో చిన్నారుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ఒకే కుటుంబంలో వరుస మరణాలు చోటు చేసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

‘గృహలక్ష్మి’ యోగం ఎవరికో..!

- ముగిసిన దరఖాస్తుల పరిశీలన
- నియోజకవర్గంలో 12097 మందిని అర్హులుగా గుర్తించిన అధికారులు
- కొనసాగుతున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ

కోదాడరూరల్ : పేదోడి సొంతింటి కల నేరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకానికి కోదాడ మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం16841 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులపై అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి 12097 మందిని అర్హులుగా గుర్తించారు. గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తులపై గ్రామాల్లోకెళ్లి పరిశీలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక బృందాలను నియమించింది. మున్సిపాలిటీల్లో అయితే అధికారులతో పాటు బిల్ కలెక్టర్, కార్యాలయ సిబ్బందితో సర్వే చేయగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఐకేపీ సిబ్బందితో కలిసి సర్వే చేశారు. ఈ సర్వేల్లో మహిళల పేరుతో వచ్చిన దరఖాస్తులకు, అదేవిధంగా రేషన్‌కార్డు, సొంతింటి స్థలం ఉన్న, గుడిసెలు, రేకుల షెడ్డు ఉన్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యత ఇచ్చారు. దివ్యాంగులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల, జనరల్ కేటగిరీల వారీగా రిజర్వేషన్ పరంగా కేటాయించనున్నారు.



అల్వాలపురంలో సర్వే చేస్తున్న ప్రత్యేక బృందం

విడతల వారీగా ఎంపిక

నియోజకవర్గంలో 16841 దరఖాస్తులకు 12097 మందిని అర్హులుగా గుర్తించారు. కాగా అనంతగిరి మండలంలో 2273 మంది దరఖాస్తు చేసుకోగా సర్వే అనంతరం 1620 మందిని అర్హులుగా గుర్తించారు. చిలుకూరు మండలంలో 2302 దరఖాస్తులకు 1906, కోదాడ మండలంలో 1951 దరఖాస్తులకు గాను 1378, కోదాడ మున్సిపాలిటీలో 1959కి గాను 830, మోతె మండలంలో 3093 దరఖాస్తులకు 2661, మునగాలలో 3069కి గాను 2282, నడిగూడెం మండలంలో 2194 మంది దరఖాస్తు చేసుకోగా 1420 మందిని అర్హులుగా గుర్తించారు. ప్రభుత్వం నియోజకవర్గానికి ఇళ్ల కేటాయింపును బట్టి విడతల వారీగా లబ్ధిదారుల ఎంపిక చేయనున్నారు. అయితే గృహలక్ష్మి యోగం ఎవరికి వరిస్తుందోనని గ్రామాల్లో పేదలు ఆశగా ఎదురుచూస్తున్నారు. పేదల వద్ద ఉన్న కొన్ని డబ్బులకు తోడు ప్రభుత్వం నుంచి వచ్చే రూ.3 లక్షలు సహాయపడతాయని అర్హులుగా తమను గుర్తించాలని పేద ప్రజలు కోరుతున్నారు.

పారదర్శకంగా అర్హుల గుర్తింపు



గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తులను సర్వే ద్వారా పరిశీలించి పారదర్శకంగా అర్హులను గుర్తించాం. నియోజకవర్గంలో వచ్చిన దరఖాస్తులలో అర్హులను ఎంపిక చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతోంది. మొదటి విడతలో మూడువేల మంది లబ్ధిదారుల ఎంపిక ఉంటుంది. ఇలా విడతల వారీగా అర్హులందరికీ పథకం వర్తింపజేయబడుతుంది.

– సాయాగౌడ్, తహసీల్దార్, కోదాడ

పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



మునగాల : గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పలువురు ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని హరిజన కాలనీలో బీఆర్‌ఎస్ మండల నాయకుడు ఎల్.నాగబాబు ఆధ్వర్యంలో బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 35 కుటుంబాల వారు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఇటికాల జ్ఞానసుందర్, లంజెపల్లి శ్రీకాంత్, లంజెపల్లి మహేష్, సిరపంగు ప్రవీణ్, సిరపంగు గోపి, కొమ్ము నరేందర్, లంజేపల్లి కళ్యాణ్, గోపి, వంశీ, ప్రదీప్, వెంకన్న, జయరాజ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు సుంకర అజయ్‌కుమార్, కందిబండ సత్యనారాయణ, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, నర్రా ఇంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్, శ్రీను, ముత్తయ్య పాల్గొన్నారు.

కోదాడకు అర్బన్ హెల్త్ సెంటర్ మంజూరు

కోదాడ : కోదాడకు ప్రభుత్వం అర్బన్ హెల్త్ సెంటర్ మంజూరు చేసిందని, దాని నిర్మాణానికి రూ.1.43 కోట్ల నిధులు విడుదల చేసినట్లు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత అసెంబ్లీ సమావేశంలో అర్బన్ హెల్త్ సెంటర్ కావాలని తాను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడంతో మంజూరు చేసి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఇప్పటికే కోదాడ ప్రభుత్వ వైద్యశాలను 30 పడకల నుంచి 100 పడకలుగా ప్రభుత్వం మార్చిందని పేర్కొన్నారు. దీంతో హెల్త్ సెంటర్ మంజూరు చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

కోదాడ : వాసవి క్లబ్ సంస్థ సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువతలో రక్తదానంపై అపోహలు ఉన్నాయని వారు రక్తదానం చేసేలా అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గురుమూర్తి, ఇమ్మడి సతీష్, పబ్బా గీత, ఎస్ఎస్‌రావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

రాంబాయమ్మకు ‘గృహలక్ష్మి’ వర్తింపజేయాలి



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అఖిలపక్షం నాయకులు

మునగాల : మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన నిరుపేద దివ్యాంగురాలు వెగ్గళం రాంబాయమ్మకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, బీఎస్పీ నియోజకవర్గ నాయకుడు కోట మన్మధుడు పాల్గొని మాట్లాడారు. రాంబాయమ్మ గత 30 ఏళ్లుగా మానసిక వికలాంగుడైన తన కుమారుడు వెంకటేశ్వర్లుతో పూరి గుడిసెలో జీవనం కొనసాగిస్తుందని, ప్రస్తుతం పూరిగుడిసె శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉందని, దీనిపై సాక్షి దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురితమైనా అధికారలు అటువైపు కన్నెత్తి చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి రాంబాయమ్మకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మండల అధ్యక్షుడు దాసరి మధు యాదవ్, కోట ప్రవీణ్, రామ్‌లక్ష్మణ్, శివకుమార్, నవీన్ ముదిరాజ్, సతీష్ వర్మ, సువర్ణాచారి పాల్గొన్నారు.

ఘనంగా కేసీ గుప్తా జయంతి



కేసీ గుప్తా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వాసవి, వనిత క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : నేరేడుచర్లలో వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు కేసీ గుప్తా జయంతి వేడుకలను శుక్రవారం వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీ గుప్తా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవి, వనిత క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, గజ్జల కోటేశ్వర్‌రావు, ఈగా భాగ్యలక్ష్మి, సభ్యులు అరుణ, నటరాజ్, రమేష్, శ్రీనివాస్, పరమేశం, సత్యనారాయణ, సతీష్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ద్విచక్రవాహనాలు ఇవ్వాలి

మోతె : భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్రవాహనాలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఒగ్గు సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 5న హైదరాబాద్‌లో జరిగే లేబర్ ధర్నాకు అందరూ రావాలని వారు కోరారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి మంద ఉపేందర్, నార్ల రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



మఠంపల్లి : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, నాయకులు

మఠంపల్లి : దళితబంధుతో పాటు అన్నిరంగాల్లో ప్రాధాన్యం ఇస్తూ దళితులకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మూడవసారి ఆయనకు బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించిన అనంతరం మొదటిసారిగా మఠంపల్లికి వచ్చిన ఆయనకు శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రధాన రహదారిపైన గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధాన వీధిలో సాగర్ సిమెంట్స్ యాజమాన్యం చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పల్లె మట్టయ్య, నవీన్‌నాయక్, సతీష్, నరేష్, కొమ్ము సైదులు, సుదర్శన్, సుధాకర్, అయ్యప్పాచార్యులు, తులసీరామ్, భిక్షా తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఆరోగ్య కేంద్రం మంజూరు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు పట్టణ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం మంజూరైనట్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రెండు బస్తీ దవాఖానాలను మంజూరు చేసిన ప్రభుత్వం ప్రస్తుతం పట్టణ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం మంజూరు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ హాస్పిటల్‌లో అనుభవజ్ఞులైన వైద్యులు, సిబ్బంది నిరంతరం ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు.

అంగన్‌వాడీ భవనాలు నిర్మించాలి

హుజూర్‌నగర్ : అంగన్‌వాడీ కేంద్రాల భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకరించాలని అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ రాష్ట్ర నాయకురాలు వి.నిర్మల, జిల్లా అధ్యక్షురాలు నాగలక్ష్మి కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను వారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో శాంతరాజ్యం, రాములమ్మ, జరీనా, సుజాత, సరిత, ఇమాంబీ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం..

వీఓఏల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన ఏకైక ఎమ్మెల్యే సైదిరెడ్డి అని గరిడేపల్లి వీఓఏలు అన్నారు. ప్రభుత్వం వీఓఏల గౌరవ వేతనాలు రూ.8 వేలకు పెంచినందుకు కృతజ్ఞతగా శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



గరిడేపల్లి : క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఈఓ, సర్పంచ్

గరిడేపల్లి : మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని ఎంఈఓ చత్రూనాయక్, సర్పంచ్ సుందరి నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడలను వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో సువర్ణ, మేకల శోభన్‌బాబు, సీతారాంరెడ్డి, జ్యోతి, యాదయ్య, ప్రదీప్, అంబేద్కర్, బాబు, ప్రమీల, గుర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి

కోదాడ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోదాడ మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి కోరారు. శుక్రవారం కోదాడ బాలుర పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్, హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, జనార్దన్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రానికి ఉత్తమ అవార్డు



అవార్డు అందుకుంటున్న కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ లవకుమార్

గరిడేపల్లి : రైతుల అభ్యున్నతికి తోడ్పాటునందించినందుకు గాను గడ్డిపల్లిలోని శ్రీ అరబిందో గ్రామీణాభివృద్ధి సంస్థ కృషి విజ్ఞాన కేంద్రానికి ఐసీఏఆర్ ఉత్తమ అవార్డు ప్రదానం చేసింది. నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నారమ్) 48వ స్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో ఐసీఏఆర్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎడ్యుకేషన్ డాక్టర్ జేసీ కత్వాల్ చేతుల మీదుగా కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవకుమార్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా లవకుమార్ మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా నిర్వహించిన షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక కార్యక్రమాల పనితీరును పరిశీలించి నారమ్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు నేతృత్వంలో కేవీకేకు ఉత్తమ సహకార సంస్థ అవార్డును ఎంపిక చేయబడినట్లు తెలిపారు. గత మూడు ఏళ్లుగా నారమ్ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ సైంటిస్ట్, షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక చైర్మన్ డాక్టర్ ఎం.బాలకృష్ణన్ ఆధ్వర్యంలో కేవీకే పలు అంశాలపై రైతులకు వృత్తి నైపుణ్య శిక్షణ, కీలక ఉత్పత్తుల పంపిణీ చేసి రైతులకు చేయూతనిచ్చినందుకు అవార్డు వచ్చిందన్నారు. అరబిందో గ్రామీణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఎన్‌రెడ్డి, కార్యదర్శి ఎం.స్నేహలత, బోర్డు డైరెక్టర్‌ల నేతృత్వంలో కేవీకే శాస్త్రవేత్తలు సిబ్బంది కృషి, రైతుల సహకారంతో అవార్డు లభించిందన్నారు.

సాగు నీటిని విడుదల చేయాలి

హుజూర్‌నగర్ : నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పులిచింతల అంజిరెడ్డి కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఇప్పటికే ఎడమ కాలువ పరిధిలో చెరువులు, కుంటలు, నాటిన వరి పొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో సాగర్‌లో 517 అడుగులు ఉన్నప్పుడే నీటిని విడుదల చేశారని, ప్రస్తుతం 523 అడుగులు ఉన్నా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా అవసరాలకు నీటిని విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. శనివారం కిసాన్ సెల్ ఆధ్వర్యంలో ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి ఆర్‌డీఓకు వినతి పత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, మాజీ జెడ్పీటీసీ గల్లా వెంటేశ్వర్లు, సీహెచ్.రాము, వై.వీరబాబు నాయకులు పాల్గొన్నారు.

మోహన్‌సాయిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి



మోహన్‌సాయిని సన్మానిస్తున్న దామోదర్‌రెడ్డి, తదితరులు

హుజూర్‌నగర్ : అనలాగ్ మిషన్ అంతరిక్షయాత్రకు సంబంధించిన శిక్షణకు ఎంపికైన ఆకుల మోహన్‌సాయిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఎండీఆర్ హైస్కూల్ చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఇటీవల పోలాండ్‌లో అంతరిక్ష మిషన్ ఆస్ట్రోనట్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని పట్టణానికి విచ్చేసిన ఆయనను శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ఎండీఆర్ హైస్కూల్‌లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం భూపాల్ రెడ్డి, ఏఓ నర్సిరెడ్డి, తల్లిదండ్రులు శ్రీనివాస్, నాగజ్యోతి, రామకృష్ణ, రాము పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి బహూకరణ

మోతె : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు శుక్రవారం రత్న సూర్య కుటుంబం ట్రస్టు హైదరాబాద్ వారు రూ.60 వేలు విలువ గల క్రీడా సామగ్రిని బహూకరించారు. శుక్రవారం పాఠశాలలో క్రీడా వస్తువులను స్థానిక గ్రామ సర్పంచ్ మెట్టు అలివేలు నారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.తిర్మలరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రత్న ట్రస్టు హైదరాబాద్ వారు పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ గురిజాల స్వరూప, ఉపాధ్యాయులు టి.కృష్ణవేణి, మహిళా సంఘం సభ్యులు యూనాల శోభారాణి, బొక్క కమిత, కుంట విజయ, కొండలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

మఠంపల్లి : మండలంలోని బీల్యానాయక్ తండాలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శుక్రవారం స్థానిక కోఆప్షన్ సభ్యుడు, బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బానోతు కోటానాయక్ రూ.15వేలు విలువ గల క్రీడా దుస్తులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ధారావత్ శౌరినాయక్, వార్డు సభ్యులు బోజ్యా, రమేష్, హనుమా, గ్రామపెద్దలు, నవీన్‌నాయక్, రవినాయక్, కాంతారావు, కోట్యా, రాంజీ, గోవిందు, టీక్యా హెచ్ఎం రామిశెట్టి వేణుగోపాల్, ఉపాధ్యాయులు శారద, వేణుమాధవ్, బ్రహ్మరెడ్డి, పీఈటీ ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



కోదాడ : శిక్షణ శిబిరంలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

కోదాడ : కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ శుక్రవారం కోదాడలోని సీసీరెడ్డి విద్యానిలయంలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ శిబిరంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, ఆనందభాస్కర్, మోతీలాల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

నేరేడుచర్ల : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి కె.ప్రసాద్, హెచ్ఎంలు బట్టు మధు, కట్ట మాధవి, పీఆర్‌టీయూ నాయకులు శ్రీనివాస్, సైదులు, శ్రీదేవి, స్వాతి, విజయ్‌కుమార్, యాదగిరి తదితరులున్నారు.



మేళ్లచెరువు : తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

మేళ్లచెరువు : ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని శుక్రవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందించారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, నాయకులు షేక్ ఖాసీం, సైదిరెడ్డి, కోటేశ్వరరావు, ఉపేందర్, కరుణాకర్, శ్రీనివాస్, జానకి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

మునగాల : మండల వ్యాప్తంగా గల 44 పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో ఓటు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

నడిగూడెం : మండలంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతీ, యువకుల కోసం ఈ నెల 2, 3 తేదీల్లో నిర్వహించబోయే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ టి.నాగేశ్వరరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

హుజూర్‌నగర్‌లో నేడు బైక్ ర్యాలీ

హుజూర్‌నగర్ : ఓటరు నమోదుపై అవగాహనలో భాగంగా హుజూర్‌నగర్‌లో శనివారం ఉదయం ఏడు గంటలకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆర్డీఓ జగదీశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

చిలుకూరు వాసికి డాక్టరేట్



పల్లపాటి సైదులు

చిలుకూరు: చిలుకూరు గ్రామానికి చెందిన పల్లపాటి సైదులు గణితం విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. ప్రస్తుతం ఆయన కోదాడలోని కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. రాజస్థాన్ సన్‌రైజ్ విశ్వవిదాలయంలో డాక్టర్ రాజీవ్ కుమార్ ఆధ్వర్యంలో న్యూమరికల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ సమ్ నాన్ న్యూటానియన్ ఫ్లూయిడ్ ఫ్లో ఓవర్ యాన్ ఇన్‌క్లయినైడ్ అనే అంశంపై పరిశోధనకు చేసినందుకుగాను తనకు డాక్టరేట్ పట్టా అందజేసినట్లు శుక్రవారం ఆయన తెలిపారు. ఈమేరకు కేఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగు, ఏఓ మాధవి, రామారావు, వెంకటేశ్వర్లు, అధ్యాపకులు సైదులును అభినందించారు.

ఘనంగా ఎల్ఐసీ ఆవిర్భావ దినోత్సవం



ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగులు

కోదాడ : భారత ఆర్థిక వ్యవస్థలో ఎల్ఐసీ ముఖ్య పాత్ర పోషిస్తుందని, గడిచిన 67 సంవత్సరాలుగా వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తుందని కోదాడ ఎల్ఐసీ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ భానుకుమార్ అన్నారు. శుక్రవారం కోదాడ ఎల్ఐసీ కార్యాలయంలో ఎల్ఐసీ 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంజీవయ్య, జ్ఞానప్రకాశ్, మల్లం రమేష్, మోహన్‌రెడ్డి, ఉద్యోగులు, పాలసీదారులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వారబందీ పద్ధతిన సాగర్ నీరివ్వాలి

నడిగూడెం : వారబందీ పద్ధతిన సాగర్ నీటినందించాలని టీడీపీ మండల అధ్యక్షుడు దొంతగాని శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు గుండు నాగేశ్వరరావు, బోరుగడ్డ థామస్, వీఎల్ఎన్.గౌడ్, వీరన్న, యల్లయ్య పాల్గొన్నారు.

అప్పుల్లో మగ్గుతున్న ‘మధ్యాహ్న’ కార్మికులు

హుజూర్‌నగర్ : మధ్యాహ్న భోజనం కార్మికులు అప్పుల్లో మగ్గుతున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని యూపీఎస్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 4న అన్ని మండల కేంద్రాల్లోని ఎంఈఓ ఆఫీస్‌ల ఎదుట నిర్వహించబోయే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్మికులు సూరమ్మ, నాగమణి, విశాలాక్షి, పద్మ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నడిగూడెం : మండల పరిధిలోని రత్నవరంనకు చెందిన కలకొండ గోపాలస్వామి (30) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం మృతుని కుటుంబానికి అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామిని విజయ్‌వర్ధన్‌రెడ్డి రెండు వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఎల్ఎన్.గౌడ్, కలకొండ వీరయ్య, కనకం రవి, హరీష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

మునగాల : మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. చివ్వెంల మండలం బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన పరుశరామ్ దంపతులు కోదాడ మండలం ఎర్రవరంలో గల దేవాలయానికి ద్విచక్రవాహనంపై వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మునగాల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఎదురుగా సర్వీసు రోడ్డు పక్కన ఉన్న రెయిలింగ్‌ను ఢీకొట్టడంతో ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు ఇరువురిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

భక్తిశ్రద్ధలతో సాముహిక వరలక్ష్మి వ్రతం

నేరేడుచర్ల : శ్రావణ శుక్రవారం సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని విజయదుర్గ ఆలయంలో మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం చిన వెంకట్‌రెడ్డి, దంపతులు నాగండ్ల శ్రీధర్- రూప, కొణతం కృష్ణారెడ్డి- సంధ్య, కర్రి సూర్యానాయణరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.